:: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (27.11.2020)

(రాగం : ద్విజావంతి - గానం : కుమారి అర్చకం మాన్య చంద్రన్)

**01.** పల్లవి : రామచంద్రుడితడు రఘువీరుడు ।
కామిత ఫలము లియ్యగలిగె నిందరికి ॥ ॥ రామ ॥

**02.** చరణం : గౌతము భార్యపాలిటి కామధేను వితడు ।
ఘాతల కౌశికుపాలి కల్పవృక్షము ।
సీతాదేవి పాలిటి చింతామణి ఇతడు ।
~~ఈ~~తడు దాసులపాలి ఇహపర దైవము ॥ ॥ రామ ॥

**03.** చరణం : పరగ సుగ్రీవు పాలి పరమ బంధుడితడు ।
సరి హనుమంతు పాలి సామ్రాజ్యము ।
నిరతి విభీషణుని పాలి నిధానము ~~ఈ~~తడు ।
గరిమ జనకు పాలి ఘనపారిజాతము ॥ ॥ రామ ॥

**04.** చరణం : తలప శబరి పాలి తత్త్వపు రహస్యము ।
అలరి గుహుని పాలి ఆదిమూలము ।
కలడన్న వారి పాలి కన్నులెదుటి మూరితి ।
వెలయ శ్రీ వేంకటాద్రి విభుడీతడు ॥ ॥ రామ ॥

\- - -